బాధిత కుటుంబానికి పుట్ట దంపతుల పరామర్శ

సాయిచరణ్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ 12: పట్టణంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన రావికంటి సాయిచరణ్ అనే యువకుడు మృతి చెందగా ఆ కుటుంబాన్ని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పరామర్శించారు. యువకుడి పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకోవడంతో కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులున్నారు.

అప్రెంటీస్‌షిప్ సర్టిఫికెట్ల పంపిణీ

సర్టిఫికెట్లను అందజేస్తున్న అధికారులు

రామగిరి, అక్టోబర్ 12 : సింగరేణి సంస్థ కార్పొరేట్ హెచ్ఆర్‌డీ విభాగం ఆధ్వర్యంలో ఐటీఐలో ఎలక్ట్రికల్, ఫిట్టర్, వెల్డర్, డీజిల్, మెకానికల్ తదితర కోర్సుల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు అప్రెంటీస్‌షిప్ సర్టిఫికెట్‌కు అక్టోబర్ 1, 2022 నుంచి 30 సెప్టెంబర్ 2023 వరకు 27 మందికి ఎంవీటీసీ, ఏపీఏలో శిక్షణనిచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ అభ్యర్థులకు గురువారం ఎంవీటీసీలో జరిగిన కార్యక్రమంలో ఎన్ఏసీ పత్రాలను ఏపీఏ ఎస్ఓటూ జీఎం బైద్య అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లన్న, డీవైఎస్ఈ అనంతుల శ్రీనివాస్ తదితరులున్నారు.

అధికారులు జవాబుదారీగా వ్యవహరించాలి

- ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్

రామగిరి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్

రామగిరి అక్టోబర్ 12 : అధికారులు విధి నిర్వహణలో జవాబుదారీగా వ్యవరించాలని ఎంపీపీ ఆరెల్లి దేవక్క సూచించారు. గురువారం ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో భాగంగా నిర్వహిస్తున్న సమావేశాలకు వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజర్ కాకపోవడంపై ఆమె మండిపడ్డారు. 23 ప్రభుత్వ శాఖలకు చెందిన డివిజన్, మండల స్థాయి అధికారులు హాజరు కావాల్సిన సమావేశానికి ఎనిమిది శాఖలకు చెందిన అధికారులు గైర్హాజరయ్యారు. సంబంధిత శాఖల అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాద్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయం, విద్యుత్, ఈజీఎస్, ఆరోగ్యం, పంచాయతీరాజ్, ఐకేపీ, మిషన్ భగీరత తదితర శాఖలకు చెందిన అంశాలపై చర్చించారు. ముఖ్యంగా రత్నాపూర్, కల్వచర్ల గ్రామాల్లో అక్రమంగా వ్యవసాయ భూముల్లో వెలుస్తున్న వెంచర్లపై పలువురు ఎంపీటీసీలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ మ్యాదరవేన శారద, ఎంపీడీవో ఇనుముల రమేశ్, తహసీల్దార్ రాంచందర్‌రావు, ఎంపీవో కాటం భాస్కర్, ఎంపీటీసీలు కొట్టె సందీప్, చిందం మహేశ్, కొప్పుల గణపతి, ఏవో భూక్యా మోహన్, పీఆర్ ఏఈ రవి కుమార్, ఏపీవో లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కోల్ ఇండియా రెస్క్యూ పోటీలపై డీడీఎంఎస్ సమీక్ష

గనిలోకి దిగుతున్న డీడీఎంఎస్, సింగరేణి, కోలిండియా బృందం

యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 12 : సింగరేణి సంస్థ ఆర్జీ2 ఏరియాలో నవంబరులో నిర్వహించనున్న కోలిండియా రెస్క్యూ ఏర్పాట్లపై డీడీఎంఎస్ అధికారులు, సింగరేణి, కోలిండియా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం రాత్రి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ సౌత్ సెంట్రల్ జోన్ అధికారి భూషణ్ ప్రసాద్ సింగ్, డీఎం ఆర్ఎస్ ధన్‌బాద్ శ్యాంమిశ్రా, హైదరాబాద్ రీజియన్ డీఎంఎస్ ఉమేశ్ ఎం సావార్కర్లు సింగరేణి, కోలిండియా అధికారులతో కలిసి ఆల్ ఇండియా రెస్క్యూ పోటీలు నిర్వహించే 7ఎల్ఈపీ గనిలోకి దిగి ఏర్పాట్లను పరిశీలించారు. సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్) ఎన్‌వీకే శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సేఫ్టీ జీఎం గురువయ్య, ఏరియా జీఎం సూర్యనారాయణ, రెస్క్యూ జీఎం వెంకటేశ్వర్లు, సేఫ్టీ రీజియన్ జీఎం సాంబయ్య, ఎస్ఓటుజీఎం అబ్దుల్ సలీం, వీకేపీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవరావు, డీఎంఎస్ అధికారులు నాగేశ్వర్‌రావు, బైసారే, జార్జీజాన్, జ్ఞానేశ్వర్, వెంకన్న బానోత్, అప్పలనాయుడు, దిలీప్ కుమార్, గౌరవ్ లడ్డా, సనత్ కుమార్, ప్రేమ్‌కుమార్, కమలేశ్ కుమార్ వర్మ ఉన్నారు.

పాలకుర్తి : యూనివర్సల్ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు

జ్యోతినగర్ : విశ్వభారతి పాఠశాలో బతుకమ్మలతో విద్యార్థినులు

పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు

గోదావరిఖని టౌన్, అక్టోబర్ 12 : ఇండో అమెరికన్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఎల్‌బీ నగర్‌లోని పాఠశాలలో గురువారం సాయంత్రం డైరెక్టర్ పెరం హేమలత శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయినులు మల్లీశ్వరి, సునీత, స్వప్న, తిరుమల, లావణ్య పాల్గొన్నారు.

మంథని, అక్టోబర్ 12: పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల, శ్రేష్ఠ కిడ్స్ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తు బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో బతుకమ్మ ఆడారు. ఇక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

గోదావరిఖని, అక్టోబర్ 12 : బతుకమ్మ, దసరా వేడుకల్లో భాగంగా గురువారం బంగ్లాస్ ఏరియా లేడీస్ క్లబ్ సభ్యులు బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు. డైరెక్టర్ ఆపరేషన్స్ సతీ మణి కల్యాణి శ్రీనివాస్, ఆర్జీ1 సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మీ శ్రీనివాస్ పాల్గొని కలిసికట్టుగా బతుకమ్మను పేర్చారు. కార్యక్రమంలో జీఎంల సతీమణులు సవిత మనోహర్, విజయ వెంకటేశ్వర్లు, మాలతి సూర్యనారాయణ, జయ సాంబయ్య, పద్మ వెంకటేశ్వర్లు, ప్రియ కేవీ రావు, జయని సుధాకర్, లేడీస్ క్లబ్ సభ్యులు చిలక లక్ష్మీ, కవిత, తార, రమ, శ్రీవాణి, హేమ, కల్యాణి మహిళలు పాల్గొన్నారు.

జ్యోతినగర్, అక్టోబర్ 12: ఎన్టీపీసీలోని విశ్వభారతి విద్యాసంస్థల్లో గురువారం సాయంత్రం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను యాజమాన్యం నిర్వహించింది. పాఠశాల క్యాంపస్‌లో విద్యార్థినులు బతుకమ్మ ఆడారు. ఇక్కడ విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్ సంధ్య, హెచ్ఎం తిరుపతి గౌడ్, సుజాత, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, నోయల్ జోసెఫ్, ఆశ కార్యకర్త, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

మంథని : కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మ ఆటలు ఆడుతున్న విద్యార్థులు

పాలకుర్తి, అక్టోబర్12: పాలకుర్తి మండలంలోని పలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో గురువారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అమ్మాయిలు కొత్త బట్టలు ధరించి, పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు.

ఆర్టీసీ బంపర్ ఆఫర్

మంథని, అక్టోబర్12: దసరా పండుగ సందర్భంగా ఈనెల 21 నుంచి 23 తేదీల్లో, 28 నుంచి 30 తేదీల్లో ప్రయాణించి రూ.11 లక్షల విలువైన బహుమతులు గెలుచుకోవాలని మంథని డిపో మేనేజర్ రాజశేఖరం గురువారం తెలిపారు. ప్రయాణికులు టికెట్ వెనుక పేరు, ఫోన్ నంబర్ రాసి ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లో టికెట్లు వేయాలని సూచించారు. లక్కీ డ్రా లో విజేతలకు బహుమతులను ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు.

కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

రామగిరి అక్టోబర్ 12 : సెంటినరీకాలనీలోని మంథని జేఎన్టీయూహెచ్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికల లెక్కింపు కేంద్రాలను గురువారం పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్, గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్ రావు పరిశీలించారు. కళాశాల అకడమిక్ బ్లాక్-2 భవనంలోని పలు స్ట్రాంగ్ రూంలు, లెక్కింపు హాళ్లను పరిశీలించి భద్రత, లెక్కింపు సందర్భంగా చేపట్టాల్సిన జాగ్రత్తలపై సంబంధిత పోలీస్ అధికారులకు సూచనలు అందించారు. ఆయన వెంట మంథని సీఐ గడికొప్పుల సతీశ్, రామగిరి ఎస్ఐ కటికె రవిప్రసాద్ తదితరులు ఉన్నారు.

గిరిజన అభివృద్ధి కమిటీ ఎన్నిక

ముత్తారం అక్టోబర్ 12 :మండలంలోని ఓడేడ్ గ్రామంలో గిరిజన అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా బుధవారం రాత్రి ఎన్నుకున్నారు. మహిళా కమిటీ అధ్యక్షులుగా బొడ్డు సారమ్మ, ఉపాధ్యక్షులుగా తోట మణెమ్మ, బెల్లంకొండ పూలమ్మ, పోలం దేవమ్మ, తోట దేవక్కను ఎన్నుకోగా పురుషుల నుంచి అధ్యక్షులుగా భీముని నగేశ్, ఉపాధ్యక్షులుగా పోలం సంతోష్, జంగ మొండయ్య, తోట ప్రదీప్, దైనేని తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మల్లేశ్, చిరంజీవి, గట్టయ్య, పోషాలు పాల్గొన్నారు.

కంప్యూటర్ అందజేత

కమాన్‌పూర్, అక్టోబర్ 12: మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కళాశాలకు కంప్యూటర్ అందజేశారు. జిల్లాలో కమాన్‌పూర్ అధ్యాపకులు రెగ్యులరైన సందర్భంగా కళాశాల అధ్యాపకులు అంతా కలిసి రూ. 40వేల విలువైన కంప్యూటర్, కలర్ ప్రింటర్‌ను ప్రిన్సిపాల్ సునందకు అందజేశారు. తిక్క రమేశ్, జాలిగం రమేశ్, బాబురావు, సంజీవ్, వంశీ, రూపరాణి, హేమ చందర్, వసీమ, సురేశ్, శేఖర్, కృష్ణమోహన్ రావు, నగేశ్ తదితరులున్నారు.

వాహనాల తనిఖీ

ముత్తారం అక్టోబర్ 12: ముత్తారం మండల కేంద్రంలోని అడవిశ్రీరాంపూర్ చౌరస్తాలో ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. అనుమానిత వాహనాలను తనిఖీ నిర్వహించి వాహన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గ్రామాధ్యక్షుడికి పరామర్శ

ముత్తారం అక్టోబర్ 12 : మచ్చుపేట బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు నీలం పాపయ్య అనారోగ్యంతో బాధపడుతూ మానకొండూర్‌లో తన కూతురు వద్ద ఉండగా విషయం తెలుసుకున్న ముత్తారం జడ్పీటీసి చెల్కల స్వర్ణలత అశోక్ కుమార్ మానకొండూర్ వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట మచ్చుపేట గ్రామ సర్పంచ్ మేడగోని సతీష్ ఉన్నారు.